క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని సుభాష్‌నగర్‌కు చెందిన అక్షిత అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న యువ చైతన్య పేయింటర్ యూనియన్ సభ్యులు బాధిత కుటుంబ కుటుంబసభ్యులకు రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు.

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు



పెంట్లవెల్లి: మండలంలోని పాత జటప్రోల్‌లో ఉన్న దర్వేషాఖాద్రి దర్గా నియాజ్ షరీఫ్(పెద్ద దర్గా) ప్రత్యేక ప్రార్థనలు ఆదివారం నిర్వహించారు. దర్గా శ్రీశైలం ప్రాజెక్ట్ కట్టినప్పటి నుంచి 6 నెలలు కృష్ణానది నీటిలో మునగడం విశేషం . మరో 6 నెలల భక్తులు దర్గాను దర్శించుకునేందుకు అవకాశం ఉంటది. అయితే ప్రతి ఏట ఉత్సవాలలో భాగంగా గ్రామస్తులు కందూరు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

సీపీఎం మండల కార్యదర్శిగా నాగరాజు

ఉప్పునుంతల: మండలంలోని కాంసానిపల్లికి చెందిన నాగరాజును సీపీఎం మండల కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఆదివారం అచ్చంపేట సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎల్ దేశ్యానాయక్ సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగారాజు మాట్లాడుతూ మండలంలో బడుగు బలహీన వర్గాల వారికి అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో నాయకులు శ్రీరాములు, లక్ష్మయ్య, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపును సద్వినియోగం చేసుకోండి

పెంట్లవెల్లి: సదరం క్యాంపును దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ ప్రసన్నకుమారి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు మీసేవలో స్లాట్ బుక్ చేసుకోవాలని కోరారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 11, 18, 27వ తేదీల్లో శారీరక దివ్యాంగుల పరీక్ష, వినికిడి లోపం ఉన్నవారు 20, 27 తేదీల్లో, కంటి చూపు లోపం ఉన్న వారు 13, 27న మానసిక వికలాంగులు 7, 18న నిర్వహించే నిర్వహించే సదరం క్యాంపులకు హాజరుకావాలని తెలిపారు.

కొల్లాపూర్ మహిళకు ఆరు ఉద్యోగాలు



కొల్లాపూర్: పట్టణంలోని అంబేడ్కర్ కాలనీకి చెందిన మూలె శ్యామల ఒకే సారి ఆరు ఉద్యోగాలకు ఎంపికై ంది. ఇటీవల విడుదలైన ఫలితాల్లో గురుకుల కళాశాల జూనియర్ లెక్చరర్ (కెమిస్ట్రీ), లైబ్రేరియన్ పోస్టులకు ఎంపికైంది. టీజీటీ ఫలితాల్లో ఇంగ్లిష్, ఫిజికల్ సైన్స్, జనరల్ సైన్స్, లైబ్రేరియన్ పోస్టులకు అర్హత సాధించింది. ఎంఎస్సీ (కెమిస్ట్రీ), బీఎడ్ పూర్తిచేసిన శ్యామల.. ప్రస్తుతం ఓయూలో ఎంఈడీ చదువుతోంది. జూనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్న ఆమె భర్త రమేష్ ప్రోత్సాహంతోనే తాను ఆరు ఉద్యోగాలు సాధించినట్లు తెలిపారు.

కారు, ఆటో ఢీ: నలుగురికి తీవ్రగాయాలు

నాగర్‌కర్నూల్ క్రైం: కారు, ఆటో ఎదురెదురుగా ఢీకొని నలుగురికి గాయాలైన ఘటన మండలంలోని మల్కాపూర్ గేట్ సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితులు, ఎస్‌ఐ గోవర్దన్ వివరాల ప్రకారం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న వనపర్తి జిల్లా జమ్మాపూర్‌కు చెందిన శివతో పాటు అతడి కుటుంబ సభ్యులు పెద్దకొత్తపల్లి మండలంలోని నాయినోని పల్లి మైసమ్మ దర్శనానికి ఆటోలో బయలుదేరారు. మల్కాపూర్ గేటు సమీపంలోకి రాగానే ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఆటోలో ప్రయాణిస్తున్న గోవర్దన్, కవిత, రజిత, బాలుడు కుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు బాధితులను జనరల్ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను గెలిపించండి

వంగూరు: రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల్‌రాజ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. యువత, రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఏకం కావాలని కోరారు. నాయకులు గణేష్‌రావు, ఎల్లగౌడ్, సురేందర్, బాలస్వామి పాల్గొన్నారు.



రాకొండలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌ఓ సుధాకర్‌లాల్



పెద్దకార్పాములలో ..



కల్వకుర్తి మండలం తర్నికల్‌లో..



బిజినేపల్లి మండలం గంగారంలో..



కోడేరులో..

పోలియో రహిత సమాజమే లక్ష్యం

తెలకపల్లి: పోలియో రహిత సమాజమే లక్ష్యమని జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్ అన్నారు. ఆదివారం చిన్నముద్దునూరు, రాకొండలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌ఓ మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుంచి 5 సంవత్సరాలలోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలన్నారు. చిన్నారులు ఎక్కడున్న గుర్తించి చుక్కలు వేసేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. పెద్దూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పరిధిలో 8 కేంద్రాలు 1374 మంది చిన్నారులు ఉండగా 1339 మందికి పల్స్‌పోలియో వేశారు. బొప్పలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 7 కేంద్రాలు ఉన్నాయి. 1189 చిన్నారులకు గాను 1159 మందికి పోలియో చుక్కలు వేశారు. తెలకపల్లి ఆరోగ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14 కేంద్రాలలో 2561 మంది చిన్నారులు ఉండగా 2463 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. మొత్తం మండల వ్యాప్తంగా 97.03 శాతం నమోదు అయ్యినట్లు వైద్య సిబ్బంది ఫసియోద్దీన్ తెలిపారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి రవికుమార్, డా ప్రదీప్, డా సంధ్య, రమేష్‌రెడ్డి, జిల్లా వ్యాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, ఏఎన్‌ఎంలు రాధిక, శారద, ఆశా కార్యకర్తలు, లక్ష్మి, శ్రీలత, అలివేల, స్వప్న, కుర్వమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి: పెద్దకార్పాముల సబ్‌సెంటర్‌లో పల్స్ పోలియో కార్యక్రమాన్ని సీహెచ్‌ఓ శ్రీనివాసులు ప్రారంభించారు. మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు, సూపర్‌వైజర్ బాలాజీ, ఏఎన్‌ఎంలు పార్వతమ్మ, రేణుక పాల్గొన్నారు.

కల్వకుర్తిరూరల్: మండలంలోని రఘుపతిపేట, తోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో చిన్నారులకు పోటియో చుక్కలు వేశారు.

బిజినేపల్లి: మండలంలోని గంగారంలో ఏర్పాటు చేసిన పోలియో కార్యక్రమంలో వైద్యఆరోగ్యశాఖ లక్ష్మమని జిల్లా ఆరోగ్య పోగ్రామ్ అధికారి డా.జి.సాయినాథ్‌రెడ్డి పాల్గొన్నారు. వైద్య సిబ్బంది పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డా. ఆలోచన, శివకుమార్, శ్రీకాంత్, తేజస్విని, మేఘనారెడ్డి, పర్యవేక్షకుడు విద్యాసాగర్, విజయ్‌కుమార్, కిష్టమ్మ, రాణి, తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: మండలంలో ఐదు సంవత్సరాల పిల్లలు 3,998 మంది చిన్నారులకు ఉండగా 3,911 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ దశరథం తెలిపారు. సూపర్‌వైజర్ మంగమ్మ, హెల్త్ అసిస్టెంట్ మల్లేష్, ల్యాబ్ టెక్నిషియన్ నారాయణ, ఏఎన్‌ఎం, ఆశకార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



అమ్రాబాద్‌లో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ తారాసింగ్

చారకొండ: మండలంలోని జూపల్లి, చారకొండ తదతర గ్రామాల్లో పోలియో సరళిని మండల డివిజన్ వైద్యాధికారి లక్ష్మణ మండల వైద్యాధికారి మంజు భార్గవి పరిశీలించారు.

బల్మూర్: మండల కేంద్రంలో చిన్నారులకు గడప గడపకు పోలియో చుక్కలు వేసినట్లు పీహెచ్‌సీ ఫార్మసిస్ట్ కుమారాచారి పేర్కొన్నారు.

తాడూరు: మండలంలో 26 బూతులను ఏర్పాటు చేసి మూడు ప్రధాన రూట్‌లతో 104 మంది సిబ్బంది పోలియో చుక్కలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ కృష్ణయ్య తెలిపారు.

అమ్రాబాద్: మండలంలోని మన్ననూర్ పీహెచ్‌సీ పరిదిలో1433 చిన్నారులు ఉండగా పదిహేను కేంద్రాలు ఏర్పాటు చేసి మొదటి రోజు అందరికి పోలియో చుక్కలు వేశారు. పదర పీహెచ్‌సీ పరిదిలో మొత్తం 24 కేంద్రాలు ఏర్పాటు చేసి 2773 చిన్నారులకు చుక్కల మందు పంపిణీ చేశారు. జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌ఓ తారాసింగ్, డివిజన్ ఉప మలేరియాధికారి అశోక్ ప్రసాద్, తదితరులు పర్యవేక్షించారు. అదేవిధంగా మన్ననూర్‌లో జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనురాధ చిన్నారులకు చుక్కల మందు వేశారు.



చారకొండల మండలం జూపల్లిలో..

ఊర్కొండ: మండలంలోని పలు గ్రామాల్లో కల్వకుర్తి డివిజన్ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ భీమానాయక్ పోలీయో కేంద్రాలను సందర్శించారు. డివిజన్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసులు, కోరుకొండ హెల్త్ సూపర్‌వైజర్ ప్రసాద్, కవిత, హెచ్‌డబ్ల్యూసీ స్రవంతి, కోటేశ్వరి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

వెల్దండ: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో చిన్నారులకు చుక్కల మందులను పంపిణీ చేసినట్లు డాక్టర్ స్వరూప తెలిపారు. 42 బూత్‌లు ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని మంచాలకట్ట, మల్లేశ్వరం, గోపులాపురం, పెంట్లవెల్లి, కొండూరు గ్రామాల్లో పోలియో చుక్కలు వేశారు.



ఊర్కొండలో..



పెంట్లవెల్లి మండలం గోపులాపూర్‌లో..



వెల్దండలో ..



తాడూరు మండలం చర్ల ఇటిక్యాలలో..



బల్మూర్‌లో ..

ప్రతిఒక్కరూ భక్తిభావంతో మెలగాలి

వెల్దంద: ప్రతిఒక్కరూ భక్తిభావంతో మెలగాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రలో వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవాల పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన దేవాలయాల చరిత్రలను నేటి యువతకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా ఉత్సవాలను నిర్వహించాలన్నారు. ఈ నెల 8న వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమమ్మల కల్యాణోత్సవాలను అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. దేవాలయాల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు భూపతిరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, మోతిలాల్‌నాయక్, మట్ట వెంకటయ్యగౌడ్, పుల్లయ్య, ఎర్రశ్రీనుముదిరాజ్, రమేష్, కిష్టాల్, గోపాల్, రాజయ్య, అన్నదానం కృష్ణయ్య తదితరులు ఉన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

రెండు స్థానాల్లో విజయఢంకా మోగిస్తాం



వెల్దంద: ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయఢంకా మోగించడం ఖాయమని మాజీ ఎంపీ మల్లురవి అన్నారు. ఆదివారం వెల్దండలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను విడతల వారీగా అమలు చేస్తుండటంతో ప్రజలకు ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఏర్పడిందన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ టికెట్ తనకే వస్తుందని.. పార్టీ కార్యకర్తలు అండగా ఉండి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం చిన్నారు లకు పోలియో చుక్కలు వేశారు. సమావేశంలో మండల అధ్యక్షుడు మోతీలాల్ నాయక్, శ్రీనివాస్‌గౌడ్, భూపతిరెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, పుల్లయ్య, హమీద్, రషీద్, రమేష్ ఉన్నారు.

వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: విద్యార్థులు వార్షిక పరీక్షలు సన్నద్ధం కావాలని బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ విద్యార్థులకు సూచించారు. ఆదివారం బహుజన విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. మానసిక వత్తిడిలకు గురికాకుండ పరీక్షలకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ నాయకులు కృష్ణ, తరుణ్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ జాతరకు భక్తుల రద్దీ



పెద్దకొత్తపల్లి: మండలంలోని నాయినోనిపల్లి మైసమ్మ జాతరకు ఆదివారం భక్తులు పోటెత్తారు. గద్వాల, పెబ్బేరు, వనపర్తి ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. చిన్నారులు ఆటవస్తువులు, మహిళలు గాజులు కొనుగోలు చేశారు.

నిత్యాన్నదానానికి ముస్లిం యువకుడు విరాళం



అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి భక్తులు విరాళాలు అందిస్తున్నారని ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం మహబూబ్‌నగర్‌కు చెందిన ఎస్‌కే మన్సూర్ కుమారుడు ఎస్‌కే మినాజ్ ఆలయంలో పూజలు చేసి నిత్యాన్నదానానికి రూ. 1,00,116లు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపు విస్తృతస్థాయి సమావేశం

చారకొండ: వ్యవసాయ కార్మిక సంఘం విస్తృత స్థాయి సమావేశాన్ని ఈ నెల 5న నిర్వహిస్తునట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి. బాలస్వామి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటరాములు హాజరవుతారని తెలిపారు. వ్యవసాయ, ఉపాధి కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

చిన్నారెడ్డిని కలిసిన జెడ్పీటీసీ

వంగూరు: రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా నియమితులైన చిన్నారెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లో జెడ్పీటీసీ సభ్యుడు కేవీఎస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకె ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.



రాగి పిండి పాకెట్లు పంపిణీ



కొల్లాపూర్ రూరల్: మండలంలోని అమరగిరి చెంచు గూడెంలో వేసవిని దృష్టిలో ఉంచుకొని అన్నపూర్ణ ట్రస్టు బెంగళూరు వారి సహకారంతో ఆదివారం చెంచు కాలనీలో ఉన్న 60 కుటుంబాల చెంచులకు ట్రస్టు ఇన్‌చార్జ్ అర్జున్ గౌడ్ రాగి పిండి పాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచుల జీవన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాగిపిండి అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో నార్లాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బషీర్ అహ్మద్, ఉపసర్పంచ్ మల్లేష్, బీజేపీ నాయకులు భరత్, ట్రస్టు సభ్యులు మధుసూదన్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



కల్వకుర్తిరూరల్: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని క్లాస్‌మెట్ క్లబ్ కార్యదర్శి లక్ష్మీనర్సింహారావు అన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో క్లాస్‌మెట్ క్లబ్ రాధా అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభం అయ్యాయి. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలోని 9 మండలాలకు చెందిన ఉపాధ్యాయులు పోటీలలో పాల్గొన్నారు. మొదటి రోజు తలకొండపల్లి, వెల్దండ, చారకొండ జట్లు విజయం సాధించాయి. మళ్లీ ఈ నెల 8, 9, 10 తేదీల్లో పోటీలు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో శోభన్‌బాబు, రాజు, చంద్రమోహన్, శశాంక్, సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల సమావేశం



కల్వకుర్తిరూరల్: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు రాములు ఇటీవల బీజేపీలో చేరాడు. దీంతో ఊరుకొండ మండలానికి చెందిన ముఖ్య నాయకులు 30 మంది మండలంలోని మార్చాల గ్రామ సమీపంలోని వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం సమావేశమయ్యారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీల పరిధిలోని మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు సమావేశానికి హాజరయ్యారు. ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన జనార్దన్‌రెడ్డి నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. తమ రాజకీయ భవిష్యత్, పార్టీ మనుగడ ఎమ్మెల్సీ, ఎంపీ అభ్యర్థుల ఖరారు తదితర అంశాలను చర్చించారు. ఎంపీ అభ్యర్థుల ఎంపిక విషయంలో బీఆర్‌ఎస్ అధిష్టానం కార్యకర్తల అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. సమావేశంలో మరికొందరు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని కొందరు అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపి, బీఆర్‌ఎస్ పార్లమెంట్ అభ్యర్థుల ప్రకటన తర్వాత మరోసారి సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. సమావేశంలో జంగయ్య, ఎంపీటీసీ గోపాల్, గిరినాయక్, ఊరుకొండ మాజీ సర్పంచ్ రాజయ్య, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని చేరుకోవాలి

ఉప్పునుంతల: విద్యార్థులు శ్రద్ధగా చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని భారత్ విద్యా ఉద్యమం వ్యవస్థాపకుడు ఉపాధ్యాయుడు గాజుల వెంకటేష్ కోరారు. ఆదివారం స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో భారత్ విద్యా ఉద్యమం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రేరణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. ఇష్టపడి చదువుతూ విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని ఆయన సూచించారు. ఎలాంటి ఒత్తిడి, భయం లేకుండా ఆత్మవిశ్వాసంతో ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ప్రణాళికాబద్ధంగా చదివితే తప్పకుండ ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులకు పెన్నులను అందజేశారు. కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇమ్మడి సైదులు, ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్, భూపతికుమార్, కేజీబీవీ స్పెషలాఫీసర్ సైదా, సీఆర్టీలు జ్యోతి, ఆసీఫా తదితరులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు వెంకటేష్

రేపటి నుంచి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని సుభాష్‌నగర్‌లో పద్మావతి సహిత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 5వ తేదీ నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తునట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఉదయం 5 గంటలకు సుప్రభాతం సేవతో పాటు ఉత్సవాలను ప్రారంభం అవుతాయి. ఇందులో భాగంగా భగవద్గీత పారాయణం, విష్ణుసహస్రనామపారాయణం, సాయి భజనలు, రాత్రికి ఎదుర్కోలు నిర్వహించనున్నారు. 6న శివానంద స్వామి ప్రవచనాలు, వెల్‌బేబీషో సాయంత్రం 6 గం.లకు కలాణోత్సవం ఏర్పాటు చేసినట్లు వివరించారు. 7వ తేదీ గరుడ వాహన సేవతో ఉత్సవాలు ముగియనున్నాయి. భక్తులకు అన్నదానం చేస్తామని ఆలయ చైర్మన్ కల్వ మనోహర్ పేర్కొన్నారు.



వేంకటేశ్వరస్వామి దేవాలయం

విశ్వబ్రాహ్మణులు ఆర్థికంగా ఎదగాలి

తాడూరు: విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు వీరాచారి, అధ్యక్షుడు కృష్ణమాచారి కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో విశ్వబ్రాహ్మణ మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ కులస్తులైన శ్రీకాంతాచారి, ప్రొఫెసర్ జయశంకర్ త్యాగఫలితంగా ప్రత్యేక తెలంగాణ సాధ్యం అయ్యిందన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల సంక్షేమన్ని విస్మరించిందని ఆరోపించారు. దీంతో పల్లెల నుంచి పట్టణాలకు వలస వెళ్లారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బ్యాంక్‌ల ద్వారా రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఎదిగేందుకు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు భాస్కరాచారి, విశ్వనాథం, భరత్, బాలకృష్ణ, చంద్రమౌళి, శ్రీనివాసులు, తిరుపతాచారి, రామాచారి, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు